జిల్లాల సమాహారం

మార్పు కోసం ...

# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

26 ఆదివారం, నవంబర్ 2023 పేజీలు :04

## ఎమ్మెల్యే కాలే యాదయ్య ను

# అడ్డుకున్న యువకులు

**చేవెళ్ల: నవంబర్25(మరో ఉదయం):**

అడుగడుగనా ఎమ్మెల్యే కాలే యాదయ్య ను అందుకుంటున్న ప్రజలు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య శనివారం చిలుకూరు, శ్రీరామ్ నగర్ లో కాలే యాదయ్య ను అడ్డుకోవడంతో బీఆర్ఎస్ కార్యకర్తలకు, నిరసనకారులకు తీవ్ర తోపులాట జరిగింది.దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి ఆందోళన కారులను అదుపు చేశారు. ఎమ్మెల్యే గా ఉన్నపుడు తమ సమస్యలను పరిష్కరించ డానికి సమయం ఇవ్వలేదని ఆందోళన కారులు ఆరోపించారు. ఇప్పుడు ఎన్నికల సమయంలో తాము. గుర్తుకు వచ్చామా అని. ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులను పెట్టుకొని ప్రచారం చేయాల్సిన పరిస్థితి ఎమ్మెల్యే యాదయ్య కు రావడం విశేషం.





# నా జీవితం తెరిచిన పుస్తకం

-ఓటమి భయంతో నా బంధువులకు డబ్బులు ఇచ్చి నా మీద దుష్ప్రచారం చేయిస్తున్నారు

-నవంబర్ 30న ప్రజలే బుద్ధి చెప్తారు

-కాంగ్రెస్ పార్టీకి లభిస్తున్న ఆదరణ చూసి అబద్దాలు ప్రచారం చేస్తున్నారు

-ఓటమి భయంతో పిచ్చి కూతలు కూస్తున్నారు.

2లో





హాజరైన జనం

## భారతీయ జనతా పార్టీ, జనసేన

# సమిష్టిగా పోరాడుతుంది

3



## రాష్ట్రంలో కేసిఆర్ ను ,కేంద్రంలో మోడీని

# ఓడించాలి

-అబద్దాల పాలన చేస్తున్న బిఆర్ఎస్,బీజెపి లను ఓడించాలి.

-జాగో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ విశ్రాంత ఐఎఎస్ ఆకునూరి మురళి

2



మరో ఉదయం

# నా జీవితం తెరిచిన పుస్తకం

మొదటిపేజీ తరువాయి

**చేవెళ్ల: నవంబర్25(మరో ఉదయం):**

తాను యువకుడిగా ఉన్నప్పుడు ఎన్నికల్లో నామినేషన్ వేస్తే కొందరు నన్ను రౌడీలతో కిడ్నాప్ చేయించి చంపడానికి ప్రయత్నించరని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భీమ్ భరత్ అన్నారు. శనివారం నియోజక వర్గంలోని షాబాద్, చేవెళ్ల మండలాల్లోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వ హించారు . ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ షాబాద్ మండలంలో 40ఏళ్ల నుంచి ఉన్న అణచివేతను బద్దలు కొడతానని అన్నారు.మీ బిడ్డగా వచ్చ తనను ఒక్కసారి ఆశీర్వదించాలని కోరారు. ఈసి వాగు దాటడానికి ఎమ్మెల్యే కాలే యాదయ్య కు కొందరి అనుమతి కావాలి. కానీతనకు మాత్రం ప్రజల అనుమతి మాత్రమే కావాలన్నారు. షాబాద్ భూముల్లో రైతుల పొట్ట కొట్టి వేల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. ఒక్కసారి కాంగ్రెస్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. చందన వెళ్లి సీతారాంపురం భూముల్లో ఈ దొంగలు తిన్న ప్రజల సొత్తు తిరిగి కక్కిస్తా అని పేర్కొన్నారు.తన జీవితం చేవెళ్ల ప్రజలకు ఒక తెరిచిన పుస్తకం లాంటిదని కొత్తగా చెప్పాల్సిందేమీ లేదని అన్నారు. కాలే


ప్రజలకు అభవాదం చేస్తున్న భీమ్ భరత్.

యాదయ్యతో పాటు మరి కొంతమందికి తాను లొంగకుండా ఉన్నందుకు తనపై కేసులు



కాంగ్రెస్ లో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న దృశ్యం.

పెట్టించి నానా ఇబ్బం దులకు గురి చేసిన భరించనని అన్నారు. ఓటమి భయంతో కాలే యాదయ్య తన బంధు వులకు డబ్బులు ఇచ్చి తనపై దుష్ప్రచారం చేయిస్తు న్నాడని , కాని చేవెళ్ల ప్రజలకు తానేంటో తెలుసని ప్రజల కోసం పోరాడి జైలుకెళ్ళిన చరిత్ర తనదన్నారు.తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డూలు అమ్ముకొని, ప్రజలను దోచుకొని వేలకోట్లకు అధిపతి అయిన చరిత్ర కాలే యాదయ్యదన్నారు. షాబాద్ మండలంలో అనేక సంవత్సరాల తరబడి ఉన్న అణిచివేతను డిసెంబర్ 3 తరువాత బద్దలు కొడతానని భీమ్ భరత్ అన్నారు. షాబాద్ లో పెద్ద ఎత్తున స్వచ్ఛం దంగా కార్యకర్తలు ప్రజలు తరలివచ్చారు. అరిచివేతను బద్దలు కొడతానని షాబాద్ బిడ్డగా షాబాద్ నడిబొడ్డున నిలబడి ప్రమాణం చేస్తున్నానని అన్నారు. ఓటమి భయం పట్టుకున్న కాలే యాదయ్య మరి కొంతమంది కలిసి తన బంధువులకు డబ్బులు ఇచ్చి అసత్య ఆరోపణ చేస్తున్నారని తానేంటో షాబాద్ ప్రజలకు తెలుసునని పేర్కొన్నారు .కాల యాదయ్య, టిఆర్ఎస్ గుండాలు ఎన్ని ట్రిక్కులు ప్లే చేసిన షాబాద్ గడ్డ కాంగ్రెస్ వైపు ఉందని అన్నారు. సీతారాంపురం షాబాదు మండల భూముల్లో దోచుకున్న చరిత్ర కలే యాదయ్యది అదే ప్రజలకు న్యాయం జరగాలని కొట్లాడిన చరిత్ర తనదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే హామీ ఇచ్చిన అన్ని పథకాలను అద్భుతంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు.


వికలాంగురాలి సమస్య వింటున్న భీమ్ భరత్.

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో పెద్ద సంఖ్యలో చేరికలు.

శనివారం మొయినాబాద్ మండలంలోని అండాపూర్ గ్రామానికి చెందిన సుమారు 50 మంది టిఆర్ఎస్ కు చెందిన ముఖ్య నాయకులు బీమ్ భరత్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి రోజూ రోజుకు కొండంత అండ అవుతుందన్నారు.చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా భారీ మెజార్టీతో ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి ప్రతి కార్యకర్త ఒక రేవంత్ రెడ్డి లా ఒక భీమ్ భారత లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అండాపూర్ గ్రామానికి చెందిన నాయకులు పాల్గొన్నారు.


ప్రచారంలో మహిళలతో కాంగ్రెస్ అభ్యర్థి భీం భరత్

# రాష్ట్రంలో కేసిఆర్ ను ,కేంద్రంలో మోడీని ఓడించాలి

మొదటిపేజీ తరువాయి

**రంగారెడ్డి:నవంబర్25(మరో ఉదయం):**

అసమర్థత,అబద్ధాల,అహంకారంతో పాటు మత విద్వేష, ఫాసిస్టు పాలన సాగిస్తున్న మోడీ సర్కారును, అవినీతి నియంతృత్వ కేసీఆర్ పాలనను ఓడించండని పిలుపునిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామ్య వేదిక, జాగో తెలంగాణ బస్సుయాత్ర 23వ రోజు శనివారం యాత్ర మొయినాబాద్, చెవేళ్ళ లలో జరిగింది.ఈసందర్భంగా జరిగిన సభలలో జాగో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ విశ్రాంత ఐఏఎస్ ఆకునూరి మురళి మాట్లాడుతూనాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను వేలకోట్ల కుంభకోణాలతో కేసీఆర్ కుటుంబం తన్నుకుపోయిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు మిషన్ భగీరథ పేరిట అడ్డు అదుపులేని అవినీతి జరిగిందన్నారు. అవినీతి ఫలితంగానే ప్రాజెక్టు కుంగుబాటుకు గురైందన్నారు. రాష్ట్రంలో విద్యా, వైద్యం నాశనం అయిందన్నారు నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం జరిగిందన్నారు. నిరుపేదలకు ఇల్లు, ఇళ్ల స్థలాలు, కార్మికులకు కనీస వేతనాలు అందలేదన్నారు. రైతుబంధు రైతులు కానీ రైతులకు జేబులు నింపుతుందన్నారు. చిన్నస్థాయి రైతులు, రైతు కూలీల బతుకులు అధ్వానంగా మారాయన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను వమ్ము చేసిన నియంతృత్వ కేసీఆర్ పాలనను ఓడించాలన్నారు.కేంద్రంలో మోడీ ప్రభుత్వం విదేశాలలో ఉన్న నల్ల ధనం తెచ్చి ప్రతి కుటుంబానికి 15 లక్షలు ఇస్తామని , ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు అనే భారీ ఎజెండాను ప్రకటించి మొండి చేయి చూపిందన్నారు. కానీ బడా కార్పొరేట్ కంపెనీలకు 16లక్షల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిందన్నారు. ప్రజల మధ్య కులమత బేధాలు రెచ్చగొట్టే విధానాలు అమలు చేస్తూ, ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తుందన్నారు.మోడీ విధానాలను 9 ఏళ్లుగా కేసీఆర్ సమర్థిస్తూ వచ్చారన్నారు. వీరికి మతతత్వ ఎంఐఎం పార్టీ మద్దతిస్తుందన్నారు. ఈ మూడు పార్టీలు పరస్పరం సహకరించుకుంటూ ఓట్లు, సీట్ల రాజకీయం చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో, దేశంలో దేశ సంపదను దోచుకుంటూ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తూ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న మోడీ, కేసీఆర్ సర్కార్లను ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ లక్ష్మి నారయణ,ప్రొపెసర్ పద్మజా షా, నైతథ గొవర్ధన్ ,డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, పిడిఎస్ యు రాష్ట అధ్యక్షులు మహేశ్ డిబిఎఫ్ రాష్ర కార్యదర్శి నాయకులు పులి కల్పన ,సతీష్,కళాకారులహ, సంధ్య,సౌజన్య,,గౌస్, బాలు,రాము,శివ ,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# నాసికా చిత్రకారుడు సత్యవోలు రాంబాబు కి డాక్టర్ పట్టాభి జాతీయ అవార్డ్

**హైదరాబాద్:నవంబర్25(మరో ఉదయం):**

డాక్టర్ పట్టాభి కళా పీఠం 11వ వార్షికోత్సవాన్ని పురస్కించుకుని గుంటూరు లోని బ్రాడిపెట్ సి. పి. యం కార్యాలయ వేదికలో ప్రముఖ నసికా చిత్రకారుడు సద్గురు ది స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ వ్యవస్థాపకులు డాక్టర్ సత్యవొలు రాంబాబు కి జాతీయ స్థాయి లో ఉత్తమ చిత్రకారడిగా అవార్డ్ తో పాటు వెయ్యి నూట పదహారు రూపాయలు నగదు శుక్రవారం అందించినట్లు గా ఆయన తెలిపారు.ఈ అవార్డ్ ను లవకుశ చిత్రంలో కుశుడు పాత్రధారి వుయూరి నాగ సుబ్రమణ్యం, డాక్టర్. తూములురి రాజేంద్ర ప్రసాద్ మరియు ఆంధ్రా బ్యాంక్ మాజీ డైరెక్టర్ కె. హరిబాబు అందించారు. ఈ సంధ్బంగా అంధ్రప్రదేశ్ ఎంప్లోయస్ అసోసియేషన్ ఫౌండర్ రమణయ్య, అజయ్, ఏడు కొండలు, దేవ ప్రసాద్, శివరావు అభినందించారు. ఈ సదర్భంగా రాంబాబు మాట్లాడుతూ ఆంధ్రాబ్యాంక్ వ్యవస్థాపకులు పట్టాభి సీతారామయ్య గారి అవార్డ్ అందుకొన్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.



# భారతీయ జనతా పార్టీ, జనసేన సమిష్టిగా పోరాడుతుంది

మొదటి పేజీ తరువాయి

**హైదరాబాద్:నవంబర్25 (మరో ఉదయం):**



కుత్బుల్లాపూర్ లో కూన శ్రీశైలం గౌడ్ ను గెలిపించాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు.శనివారం ఎన్నికల ప్రచారం లో భాగంగా తెలంగాణ లోని పలు నియజకవర్గాల్లో ప్రచారం నిర్వహించారు. కుత్బుల్లాపూర్ లో నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ లో బలమైన నాయకుడు శ్రీశైలం గౌడ్..కుత్బుల్లాపూర్ లో ఏ సమస్యలు ఉన్న భారతీయ జనతా పార్టీ, జనసేన సమిష్టిగా పోరాడుతుంది దేశానికి మోడీ గారి లాంటి బలమైన నాయకత్వం కావాలన్నారు.నా మిత్రుడు శ్రీశైలం ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.తెలంగాణకు బీసీ ముఖ్యమంత్రి కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.బీసీ ముఖ్యమంత్రి బిజెపితోనే సాధ్యం.నరేంద్ర మోడీ కి ఓటేస్తే పవన్ కళ్యాణ్ కు ఓటేసినట్టే.అన్నారు. కుత్బుల్లాపూర్ లో శ్రీశైలం గౌడ్ కు ఓటేస్తే పవన్ కళ్యాణ్ కు, జనసేనకు వేసినట్టే.దేశంలో ఉగ్రదాడులు జరగకుండా బలంగా నిలబడిన పార్టీ బిజెపి అని పేర్కొన్నారు. నరేంద్ర మోడీ లాంటి ఒక బలమైన నాయకత్వంలో దేశం ప్రగతిపథాన నడుస్తుందని అన్నారు.



## ప్రచారంలో దూసుకుపోతున్న జనసేన ...

**కూకట్పల్లి మరో ఉదయం ప్రతినిధి:**

కె. పి. హెచ్.బి డివిజన్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ముందుగా బిజెపి బలపరిచిన జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ నాయకత్వాన్ని బలపరుస్తూ,బిజెపి శ్రేణులు,జనసేన శ్రేణులు,మహిళా నాయకులు ఘన స్వాగతం పలికారు.శ్రీల పార్క్, రమ్య గ్రౌండ్స్, కె. పి. హెచ్.బి,3ఫేస్ వరకు పాదయాత్ర కొనసాగింది. ఆనంతరం ఆయన మాట్లాడుతూ కె. పి. హెచ్. బి డివిజన్ ప్రాంతంలో నివసించేవారు ఎక్కువగా విద్యావంతులు, చైతన్యవంతులు కూకట్పల్లి నియోజకవర్గం లో గెలుపు ఈసారి యువతి యువకుల మీద ఆధారపడి ఉందని,యువత మేల్కొని ఈసారి ఎన్నికలలో అందరూ విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని కోరారు.ప్రతి ఒక్కరు కూడా క్రమ సంఖ్య ఏడు 7,గాజు గ్లాసు గుర్తు మీద ఓటు వేసి నన్ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరుచున్నాను.నేను గెలిచిన తర్వాత ముఖ్యంగా ఈ ప్రాంతంలో ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తానని చెప్పారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు,డివిజన్ అధ్యక్షులు గంధం రాజు,కొల్లా శంకర్,ప్రసాద్, డివిజన్ నాయకులు, బిజెపి నాయకులు, జనసేన నాయకులు, గోపాల్ నగర్ యువత, మహిళా నాయకులు, వీరమహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## కూకట్ పల్లి నియోజకవర్గం ప్రచారంలో దూసుకుపోతున్న బండి లకుమాదేవి

**కూకట్పల్లి మరో ఉదయం ప్రతినిధి:**

ఇంటింటి ప్రచారంలో భాగంగా కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ సతీమణి బండి లకుమాదేవి మోతీ నగర్ పలు కాలనీలలో ప్రచారం చేశారు. బండి లకుమాదేవి మాట్లాడుతూ చిన్నతనం నుండి కష్టపడి పైకి వచ్చిన వ్యక్తుల్లో బండి రమేష్ ఒకరు. ఎప్పుడు ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనలోనే ఉండేవాడు. బండి రమేష్ కి ఒక్కసారి ఓటు వేసి గెలిపించండి అతని మంచితనం ఏంటో మీకే తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజలకి చాలా ఉపయోగపడేలా ఉన్నాయి అని ముఖ్యంగా ఈ గ్యారెంటీ పథకాలలో మహిళలకి పెద్దపీట వేశారు. మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అని ఈ నెల 30వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ కి ఓటు వేసి బండి రమేష్ నీ గెలిపించాలని కోరారు.



## మాలా,మాదిగల మద్దతు భీమ్ భరత్ కే

**చేవెళ్ల:నవంబర్25(మరో ఉదయం):**



చేవెళ్ల నియోజకవర్గంలోని మాలా మాదిగలు అందరం తమ మద్దతు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భీమ్ భరత్ కు తెలుపుతున్నామని హిమాయత్ నగర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కంచర్ల శేఖర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కి ఓట్లు వేసి భరతన్నను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని పేర్కొన్నారు .నియోజకవర్గం లోని ప్రతి అంబేద్కర్ , దళిత సంఘలకు ఇప్పటికే పిలుపునిచ్చామన్నారు .అంబేద్కర్ వాదులమంత కలిసి అంబేద్కర్ సిద్ధాంతాల కోసం ఆకలితో ఉన్న పేద ప్రజల కోసం పోరాడిన భీమ్ భరత్ ను సపోర్ట్ చేసి భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు.నాడు అంబేద్కర్ కలలుగన్న ఆశయాల సాధన కోసం ఎన్నో ఆకలి పోరాటాలు చేసి వేలాదిమంది పేదలకు భూములు పంపిణీ చేసిన వ్యక్తి భీమ్ భరత్ అన్నారు. ప్రతి పేదవాడికి సమన్యాయం దక్కాలని 20 ఏళ్లు అలుపెరగని పోరాటం చేసిన భీమ్ భరత్ ను భారీ మెజారిటీతో మెజార్టీతో గెలిపిస్తామని స్పష్టం చేశారు.

# నిజామాబాద్‌లో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

## పార్టీకి మండవ వెంకటేశ్వర రావు గుడ్‌బై నేడు రాహుల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

**నిజామాబాద్,నవంబర్25 (మరో ఉదయం):**

ఎన్నికలకు నాలుగు రోజుల ముందు నిజామాబాద్‌లో బీఆర్ఎస్‌కు బిగ్‌షాక్ తగిలింది. పార్టీకి చెందిన కీలక నేత మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. శనివారం బోధన్‌లో రాహుల్ గాంధీ సమక్షంలో ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. గతంలో కేసిఆర్ పిలుపుతో బిఆర్ఎస్‌లో చేరినా ఆయనకు ఎలాంటి ప్రాధాన్యం ఇవ్వలేదు. తెలుగుదేశం పార్టీలో మండవ వెంకటేశ్వరరావు పలు కీలక పదవులు చేపట్టారు. గత ఎన్నికలకు ముందు కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ప్రస్తుతం కాంగ్రెస్ అగ్రనేతల ఆహ్వానం మేరకు మండవ పార్టీ కండువా కప్పుకోనున్నారు. మండవ వెంకటేశ్వరరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిచ్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం నుంచి ఒకసారి ఎమ్మెల్యేగా గెలిచి ఎక్సైజ్ శాఖ, విద్యా శాఖ, భారీ నీటిపారుదల శాఖల మంత్రిగా పని చేశారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం కొనసాగుతోంది. ఇతర పార్టీలకు చెందిన నేతలు చాలా మంది హస్తం పార్టీకి క్యూకడుతున్నారు. శుక్రవారం అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం బీఆర్ఎస్ పార్టీకి గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ గూటికి చేరగా.. మరో మాజీ మంత్రి కారు దిగి హస్తం గూటికి చేరేందుకు సిద్ధమయ్యారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన సీనియర్ నేత, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర్ రావు నేడు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. రాహుల్ గాంధీ సమక్షంలో ఆయన హస్తం పార్టీలో చేరతారు.గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన మండవ వెంకటేశ్వరరావు.. అప్పట్నుంచి ఆ పార్టీలోనే ఉన్నారు. అయితే బీఆర్ఎస్ పార్టీలో తగిన గుర్తింపు లేదని ఆయన గతకొంతకాలంగా కారు పార్టీకి దూరంగా ఉంటున్నారు. ఎన్నికల నేపథ్యంలో ఆయన పార్టీ మారేందుకు సిద్ధమయ్యారు. నిజామాబాద్ జిల్లాలో సెటిలర్ల ఓట్లపై మండవ ప్రభావం చూపే అవకాశం ఉంది. నిజామాబాద్ రూరల్, ఆర్మూర్, బోధన్, బాన్సువాడలో సెటిలర్ల జనాభా ఎక్కువ. సెటిలర్లకు పెద్ద దిక్కుగా వ్యవహరిస్తారని మండవకు పేరుంది. దీంతో సెటిలర్లు కాంగ్రెస్ వైపు చూసే అవకాశముంది.మండవ వెంకటేశ్వరరావు తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చారు. డిచ్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 1985లో తొలిసారి పోటీ చేసి అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఆ తర్వాత 1989, 1994, 1999 ఎన్నికల్లో వరుసగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 1995లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా, 1997లో నారా చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో ఎక్సైజ్ శాఖమంత్రిగా పని చేశారు. మండవ వెంకటేశ్వరరావు 1999 ఎన్నికల్లో గెలిచిన తర్వాత చంద్రబాబు మంత్రివర్గంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా మూడేళ్ల పాటు పని చేసి, 2002లో విద్యాశాఖ మంత్రిగా భాధ్యతలు నిర్వహించాడు. ఆ తర్వాత 2004 టీఆర్ఎస్ అభ్యర్థి గడ్డం గంగారెడ్డి చేతిలో ఓటమి పాలయ్యాడు. 2008 (ఉప ఎన్నిక) 2009, 2010 ఎన్నికల్లోనూ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2014లో జరిగిన ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నారు. 2019లో టీఆర్ఎస్ (ఇప్పుడు బీఆర్ఎస్) పార్టీలో చేరారు. తాజాగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు.

# నిరంతర కరెంట్‌ను కర్నాటకలో అమలు చేయగలరా?

## అక్కడ సాధ్యం చేసి..ఇక్కడ మాట్లాడాలి

## నిరంతర విద్యుత్‌పై కాంగ్రెస్ విమర్శలు అర్థరహితం

## మండిపడ్డ మంత్రి జగదీశ్ రెడ్డి

**హైదరాబాద్, నవంబర్25 (మరో ఉదయం):**

తెలంగాణ ఏర్పాడ్డ తరవాత కెసిఆర్ రాష్ట్రంలోని వినియోగదారు లందరికీ నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నది. తెలంగాణ ఏర్పడే నాటికి స్థాపిత విద్యుత్ సామర్థ్యం 7,778 మెగావాట్లు కాగా, ప్రస్తుతం 18,453 మెగావాట్లుగా ఉంది. రాష్ట్రంలో ఇంధన రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం రూ.12,727 కోట్లు కేటాయించి, 2022 ఆర్థిక సంవత్సరం నుంచి రూ.1,500 కోట్లకు పెంచింది. విద్యుత్ తలసరి వినియోగం 2014-15లో 1,356 యూనిట్లుగా ఉంది. 2021-22 నాటికి ఇది 2,126 యూనిట్లకు పెరిగింది. దేశంలో తలసరి విద్యుత్ వినియోగం 1,255 యూనిట్లుగా ఉంది. గత 9 సంవత్సరాలలో అన్ని వర్గాలకు రూ. 39,321 కోట్లతో సరఫరా పంపిణీ వ్యవస్థలకు బలోపేతం చేయడంతో 2014లో తెలంగాణ తలసరి విద్యుత్ వినియోగం 1110 యూనిట్లు ఉంటే 2023 మార్చి 31 నాటికి 2126 యూనిట్లుకు చేరింది. దీనిని ఎవరూ కాదనలేని నిజం. దీనిని గుర్తించని కాంగ్రెస్ నేతలు ఇష్టం వచ్చినట్లుగా విమర్శలు చేస్తున్నారని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. ఉచిత విద్యుత్‌ను కర్నాటకలో అమలు చేసి చూపాలని సవాల్ చేశారు. జాతీయ తలసరి విద్యుత్ వినియోగం 73శాతం అధికంగా ఉంది. ఇది రాష్ట్ర ప్రగతికి నిదర్శనం. రాష్ట్రంలో 2.47శాతం అతి తక్కువ సరఫరా నష్టాలతో తర్వాత 99.98శాతం ట్రాన్స్‌మిషన్ అవైలబిలిటీతో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఘనత సాధించింది. రైతులకు ఉచిత విద్యుత్ తో పాటు 101 యూనిట్ల వరకు ప్రతి నెలా 5,96,6 42 మంది ఎస్‌సి వినియోగదారులకు, 3,21,736 మంది ఎస్‌టి వినియోగదారులకు 2017 నుండి ఇప్పటి వరకు రూ. 656 కోట్ల విలువగల విద్యుత్‌ను ఉచితంగా ఇవ్వడం జరిగింది. 29,365 నాయీ బ్రాహ్మణులకు సెలూన్‌లకు, 56,616 లాండ్రీ




షాపులకు ప్రతి నెలా 250 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తును అందిస్తున్నది. 6667 పౌల్ట్రీ యూనిట్స్, 491 పవర్ లూమ్స్‌కు యూనిట్‌కి రెండు రూపాయల సబ్సిడీ ఇస్తుంది. 24 గంటల విద్యుత్తుపై తెలంగాణ ప్రభుత్వానికి వున్న చిత్తశుద్ధి, నిబద్ధతకు ఇదే నిదర్శనం. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా కరెంటు ఎప్పుడు వస్తదో పోతదో భగవంతుడికే ఎరుక. ఇన్వర్టర్లు, కన్వర్టర్లు, జనరేటర్లు, స్టెబిలైజర్లు ఉండేవి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఐదారేండ్ల నుంచి 24 గంటల విద్యుత్తు అందుతున్న ఒకే ఒక్క రాష్ట్ర తెలంగాణ. ఎన్నికల కోసం కాంగ్రెస్ నాయకులు 24 గంటల కరెంటు ఎందుకు రైతులకు 3 గంటలు సరిపోతుంది అన్ని ఇష్టం వచ్చినట్లుగా మాట్లడుతూ తెలంగాణ ప్రజల మనోభావాలను కించపరిచే ధోరణిలో మాట్లాడుతున్నారని జగదీశ్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ చెప్పే మాటలు నమ్మొద్దని, కర్ణాటక రాష్ట్రంలో 5 గంటల కరెంట్ ఇవ్వడానికే దిక్కులేదని మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. రైతు సంక్షేమం ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ దళిత బంధు అందజేస్తామని, ఎవరూ అపోహపడొద్దని సూచించారు. ప్రతిపక్షాలు చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కర్ణాటక రాష్ట్రంలో 5 గంటల కరెంట్ ఇవ్వడానికే దిక్కులేదని, ఆ నాయకులు రాష్ట్రానికి వచ్చి ప్రగల్బాలు పలుకుతున్నారని, గంటలు కరెంట్ ఇస్తున్న బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని కోరారు. కర్ణాటక మోడల్‌ను నమ్ముకుంటే కటిక చీకట్లోకి బతకాల్సివస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కోసం రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నారని, భవిష్యత్‌లో మరిన్ని పథకాలు తీసుకువస్తారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ప్రభుత్వం పంచిన భూములను అమ్మే హకును కల్పిస్తుందని, ప్రజలు ప్రతిపక్షాలకు తగిన బుద్ది చెప్పాలన్నారు.